# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శనివారం 06 09 2025

సంపుటి 1 సంచిక 128

పేజీలు : 02

UDYAM / TS-09-0148996


## చరిత్రలో ఈ రోజు





**1860:** సాంఘిక సేవిక, రచయిత జేన్ ఆడమ్స్ జననం.
**1906:** వైద్యురాలు,మాజీ పార్లమెంటు సభ్యురాలు కొమర్రాజు అచ్చమాంబ జననం
**1936:** తెలుగు కవి, సాహితీ విమర్శకుడు అద్దేపల్లి రామమోహనరావు జననం. (చిత్రంలో)
**1950:** అవధాని గండ్లూరి దత్తాత్రేయశర్మ జననం.
**1966:** ఎ.జి.కె. గా ప్రసిద్ధిచెందిన ఆవుల గోపాలకృష్ణమూర్తి మరణం
**1968:** పాకిస్థాన్ క్రికెట్ క్రీడాకారుడు సయీద్ అన్వర్ జననం.
**1996:** ఆంధ్ర, నాగార్జున విశ్వవిద్యాలయాలలో తెలుగు ఆచార్యుడు తూమాటి దోణప్ప మరణం (జ.1926).
**2005:** ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు డాక్టర్ పెరుగు శివారెడ్డి మరణం.
**2018:** తెలంగాణ అసెంబ్లీ రద్దు చేయబడింది.



## గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం...

వినాయకుడి నిమజ్జానానికి ఏర్పాటు పూర్తయ్యాయి. 303 కిలోమీటర్ల మేర గణేష్ శోభాయాత్రలు కొనసాగనున్నాయి. జీహెచ్ఎంసి నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 13 కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసారు. 30 వేల మందితో పోలీసు బందోబస్తు వుంటుంది. 160 యాక్షన్ టీంలు వుంటాయి. నిమజ్జనం కోసం 20 ప్రధాన చెరువులు, 72 కృత్రిమ కొలనులు, 134 క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు. హుస్సేన్ సాగర్లో 9 బోట్లు సిద్ధం చేసారు. 200 మంది గజ ఈతగాళ్లు. శానిటేషన్ కోసం 14,486 మంది సిబ్బంది, 56,187 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసారు. శనివారం 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తాయని అంచనా.

**దశ, హైదరాబాద్**



## సరూర్ నగర్ కట్టను పరిశీలించిన సీపీ

రాచకొండ సీపీ సుధీర్ బాబు శుక్రవారం నాడు సరూర్ నగర్ కట్టను సందర్శించి చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సిపి మాట్లాడుతూ.. వినాయక నిమర్జనం ఇప్పటివరకు 3వేలు గణనాధులు నిమజ్జనం కాగా, ఇంకా 20 వేల విగ్రహాల వరకు రాచకొండ పరిధిలోని పలు చెరువులు కుంటలలో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సైతం పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు సూచించారు. 12 వేల మంది పోలీసు అధికారులతో బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**దశ, హైదరాబాద్**

# సీబీఐ కేసు తేలేనా?

## బీజేపీ కోర్టులోకి బంతిని నెట్టిన రేవంత్

### రాష్ట్రమంతా మోగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు, కేసీఆర్, హరీశ్‌రావు పేర్లు

### సీబీఐ సంస్థ ఛేదించిన కేసుల కంటే, పెండింగ్ కేసులే అధికం..

7,072 అవినీతి కేసుల విచారణ వివిధ కోర్టుల్లో పెండింగ్

వాటిలో 379 కేసులు 20 సంవత్సరాలకు పైగా పెండింగ్ లో ...




**దశ, హైదరాబాద్:** ఇటీవల కాలంలో రాష్ట్రమంతా కాళేశ్వరం ప్రాజెక్టు, కేసీఆర్, హరీశ్‌రావు పేర్లు విస్తృతంగా వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ద్వారా విచారణ చేపట్టి, ఆ కమిషన్ నివేదికపై అసెంబ్లీలోనూ చర్చ జరపడమే.చర్చ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోని లోపాలు, అవినీతి ఆరోపణలు, జరి గిన అవకతవకలను బయటపెట్టేందుకు కేసును సీబీఐకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభు త్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కానీ దర్యాప్తు చేపట్టే సీబీఐపైనే పెదవి విరుపులు కనిపిస్తున్నాయి. అవినీతి కట్టడికి ప్రతి రాష్ట్రంలో ఏసీబీ ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఉండాలనే ఉద్దేశంతో సంక్లిష్టమైన, హైప్రొఫైల్ కేసుల్ని సీబీఐకి అప్పగిస్తూ వస్తున్నారు. కానీ గత రెండు దశాబ్దాలుగా కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా సీబీఐకి మాత్రం చెడ్డపేరు వస్తున్నది. సీబీఐ గణాంకాలు పరిశీలిస్తే ఆ సంస్థ ఛేదించిన కేసుల కంటే, పెండింగ్ కేసులే అధికంగా ఉన్నాయని స్పష్టమవుతున్నది. సీబీఐ దర్యాప్తు చేస్తున్న 7,072 అవినీతి కేసుల విచారణ వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 379 కేసులు 20 సంవత్సరాలకు పైగా ఉన్నాయని

..మిగతా 2వ పేజీలో ➔



## ఖైరతాబాద్ గణేశుడికి రేవంత్ పూజలు


**దశ, హైదరాబాద్:** గణేశ్ నిమజ్జనానికి ఒకరోజు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ బడా గణేశ్ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మీరు బాగా పనిచేస్తే.. నేను రెండోసారి సీఎం

### పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదు

### తామొచ్చాక 55 రోజుల్లో 11 వేల టీచర్ల నియామకాలు పూర్తి

### ఉపాధ్యాయులతో కలిసి రేవంత్ భోజనాలు



**దశ, హైదరాబాద్:** ముఖ్యమంత్రులు చాలా మంది రెవెన్యూ, ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖలని వారి దగ్గర పెట్టుకుంటారు..కానీ తాను విద్యా శాఖనునా దగ్గర పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండో సారి గెలవడానికి విద్యా సంస్కరణలే కారణం అని.. తాను కూడా విద్యా సంస్కరణలు అమలు చేసి.. రెండో సారి గెలవాలన్న స్వార్థంతోనే విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నాన్నారు. విద్యా శాఖలో సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నా .. పదేళ్లలో విద్యా శాఖ అస్తవ్యస్తమైందన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి పదేళ్లు గడిచింది.. మరి అది అమలు జరిగిందా అనేది మీరే ఆలోచించుకోవాలని టీచర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతీ పల్లెకు జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులేనన్నారు. పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదు ..2017 నుంచి టీచర్ల నియామకాలు జరగలేదు ..మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేవలం 55 రోజుల్లో 11 వేల టీచర్ల నియామకాలు పూర్తి చేశామన్నారు. విద్యను లాభసాటి వ్యాపారంగా మార్చుకుని ఆధిపత్యం చెలాయించాలని ఆనాటి పాలకులు ప్రయత్నించారన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో మీ సేవలు అవసరమని టీచర్లకు రేవంత్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. రాష్ట్రంలో ఉన్న 10 వేల పాఠశాలల్లో 34 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. చదువొక్కటే పేదల తల రాతను, రాష్ట్రం తలరాతను మారుస్తుందన్నారు. టీచర్లు అంటే ఒక కుటుంబ పెద్దగా భావించండి..పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన సమయంలో పిల్లలతో కలసి ఉపాధ్యాయులు భోజనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా తీర్చిదిద్దుదామని ప్రతినబూనుదామని.. ప్రపంచ దేశాలతో పోటీ పడేలా మన విద్యార్థులను తీర్చిదిద్దుదామన్నారు. తెలంగాణకు ఒక నూతన ఎడ్యుకేషన్ పాలసీ అవసరం . విద్యార్థుల భవిష్యత్తే తెలంగాణ భవిష్యత్తు ఆ భవిష్యత్తును మీ చేతుల్లో పెడుతున్నా మీరు, నేను కలిసి తెలంగాణను పునర్నిర్మించుకుందాం.. ఇందుకు అందరూ కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులతో కలిసి రేవంత్ భోజనాలు చేశారు.

## ఆర్ఆర్ఆర్ మార్గాన్ని మార్చాలి

### ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భూసేకరణ.. 'ట్రిపుల్ ఆర్' భూ నిర్వాసిత రైతులు



**దశ, ఎల్బీనగర్:** ప్రభుత్వం ప్రతిపాదించిన ఆర్ఆర్ఆర్(రీజినల్ రింగ్ రోడ్డు)తో వ్యవసాయం ధ్వంసం అవుతుందని, వేలాది మంది చిన్న, సన్నకారు రైతు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ప్రభుత్వం స్పందించి రీజినల్ రింగ్ రోడ్డు మార్గాన్ని మార్చాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. హయత్ నగర్ లోని లెక్చరర్ కాలనీలో శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ మండల ఉపాధ్యక్షుడు నడికుడి అంజయ్య మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం రీజినల్ రింగ్ రోడ్డుకు భూ సేకరణ చేయడం లేదని, నిబంధనలకు విరుద్ధంగా భూసేకరణ చేస్తున్నారన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి 40 కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని చెప్పి, కేవలం 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాల మీదుగా రోడ్డు వేయడం సరికాదన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న కంపెనీల భూములను కాపాడడానికి చిన్న, సన్నకారు రైతుల ప్రాణాలు తీస్తారా? అని ప్రశ్నించారు. మా ప్రాణాలు పోయినా భూములు ఇవ్వమని, పోరాటం చేసి మా భూములు కాపాడుకుంటామని తెలిపారు. తెలంగాణలో ఎక్కడైనా భూసేకరణ జరిగితే రైతులు బలవుతున్నారని, ధనవంతులు భూములు కోల్పోవడం లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులు రోడ్డున పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములు అధికంగా ఉన్న ప్రాంతాల మీదుగా రోడ్డు నిర్మించాలని సూచించారు. ప్రభుత్వం సమాచారం ఇవ్వకుండానే భూములను ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. అధికారులు సరైన సమాధానం చెప్పకుండా, రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మార్గాన్ని మార్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పుట్టపాక, సర్వేలు, వివిధ గ్రామాలకు చెందిన భూనిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

## దళితుల సమాధులు తవ్వి అస్థికలు మాయం చేసిన రియల్టర్

**దశ, రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని డబిల్ గూడ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి మాయాజాలం సమాధుల, అస్తికలు మాయమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. డబిల్ గూడ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరికొంత మంది వ్యక్తులతో కలిసి, రాత్రికి రాత్రే, జన్యుపాగ బాలమణి కి చెందిన సమాధులను ధ్వంసం చేసి అస్థికలను మాయం చేయడంపై ఆమె బోరున విలపించింది. 2006 సంవత్సరంలో 3 ఎకరాల 5 గుంటల భూమిని అమ్మగా, సమాధుల కోసం ఒక గుంట భూమిని వదులుకున్నారు. ఆ ఒక్క గుంట భూమినిరియల్ ఎస్టేట్ వారికి,ఇవ్వలేదనే అక్కసుతోనే ఈ దుర్మార్గానికి పాల్పడ్డాడని ఆమె కన్నీటి పర్యంతమయింది. అత్త మామ, భర్తకు సంబంధించిన సమాధులను ధ్వంసం చేసి అస్థికలను మాయం చేసిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని ఆమె మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. దళితులమనే రియల్ ఎస్టేట్ యాజమాన్యం ఈ చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. మా కుటుంబ సభ్యుల సమాధులను కూల్చి అస్థికలను మాయం చేసిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఉన్నతాధికారులకు వేడుకున్నారు.

## సోమక్క ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం



**దశ, తుంగతుర్తి :** తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం, నాగారం గ్రామం, బీసీ కాలనీలోని వీరభద్ర స్వామి గుడి దగ్గర శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కడియం సోమక్క మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కడియం రామచంద్రయ్య పాల్గొని గణనాథుడికి గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో పాటు, పాడి పంటలు, సిరి సంపదలు కలగజేయాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మహేష్ యాదవ్, కిరణ్, నోముల యాకుబ్, బుచ్చి బాబు యాదవ్, గణేష్, సైదులు, చిప్పలపల్లి శోభన్, మురళి, బసవరాజు, ఉమేష్, కన్నెబోయిన లింగమల్లు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**...:: దశ పెద్ద అంబర్‌పేట::...**



పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని స్వగృహ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన లడ్డు వేలం పాటలో నల్లగొండ మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి వేణు కుటుంబ సభ్యులు 36,500కు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వారి కుటుంబ సభ్యులను సన్మానించి లడ్డూను అందజేశారు

**...:: దశ పెద్ద అంబర్‌పేట::...**

దశ
నిజం.. నిర్భయంగా..

02
శనివారం
6-9-2025
WWW.DASHANEWS.COM




## హైదరాబాద్ తర్వాత నల్లగొండ పట్టణంలోనే.. : మంత్రి కోమటి రెడ్డి

**దశ, నల్గొండ:** మన సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తూ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పాత పట్టణం లోని హనుమాన్ పురాలో ఏర్పాటు చేసిన ఒకటవ నంబర్ వినాయక విగ్రహానికి మంత్రి పూజాధిక్యాలు నిర్వహించి గణేష్ శోభ యాత్రను ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గడచిన 30 సంవత్సరాల నుండి ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను, నిమజ్జనాన్ని నిర్వహించుకోవడం సాంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. లతీఫ్ సాహెబ్ దర్గా గుట్ట ,బ్రహ్మంగారి గుట్టలకు 150 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్లు నిర్మిస్తున్నామని, 30% పనులు పూర్తయ్యాయని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గణేష్ శోభయాత్ర, నిమజ్జనాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా 2000 వేల మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు .

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారు

### యూరియా కొరతతో రైతుల పడుతున్న ఇబ్బందులపై ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**దశ సూర్యాపేట ప్రతినిధి :** యూరియా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క అసమర్థత స్పష్టంగా కనిపిస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నమ్మి ఓట్లేసిన రైతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నట్టేట ముంచిండని విమర్శించారు. బి ఆర్ ఎస్ హయాంలో యూరియా కొరత లేదని, రైతులకు సకాలంలో సరిపడా యూరియా అందించామన్నారు. వాళ్ల పార్టీ మంత్రులే యూరియా లేదంటుంటే.. రేవంత్ మాత్రం సరిపడా ఉందని అబద్ధం చెపుతున్నారని ఆరోపించారు. రోజుల తరబడి వరుసలో నిలబడ్డ రైతులు, మహిళలు కడుపుమండి బూతులు తిడుతుంటే వినబడట్లేదా అని ప్రశ్నించారు. 2014 కు ముందు నీళ్లకోసం కొట్టుకున్నోళ్లు.. నేడు యూరియా కోసం కొట్టుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇంకా కేసీఆర్ ను, కేటీఆర్ ను తిట్టుడు తప్ప వేరే పనేలేదని, ప్రజల డబ్బులు దండుకోవడంలో మంత్రులు పోటీ పడుతున్నారని ఎద్దేవ చేశారు. ఈ రాష్టంలో పనిచేస్తున్న ఏకైక శాఖ పోలీస్ శాఖ మాత్రమే అని కొనియాడారు. పోలీసులు రాజకీయలకతీతంగా పనిచేయాలని, కెసిఆర్ హయాంలో ఎంత ప్రశాంతంగా ఉన్నామో.. ప్రజలందరికీ తెలుసన్నారు. రేవంత్ కు ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదని, విద్యాశాఖ దగ్గర పెట్టుకుని పిల్లల జీవితాలతో ఆటలాడుతున్నాడని అన్నారు. కృష్ణా నీళ్లు సముద్రం పాలయితుంటే.. నల్లగొండ రైతులకు నీళ్లు లేకుండా అయితున్నాయని ఇది నల్లగొండ మంత్రుల పనితీరని తీవ్రంగా విమర్శించారు.





## త్వరలో హైదరాబాద్‌కు బెబిగ్ మెడికల్ ఉత్పత్తులు

### సీఎం రేవంత్ ను కలిసిన కంపెనీ ప్రతినిధులు.

**దశ, హైదరాబాద్:** వైద్య పరికరాల తయారీలో జర్మనీకి చెందిన ప్రసిద్ధ కంపెనీ బెబిగ్ మెడికల్ తన ఉత్పత్తి యూనిట్ను తెలంగాణలో ప్రారంభించడానికి ఆసక్తిని వ్యక్తీకరించింది. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ని బెబిగ్ మెడికల్ కంపెనీ చైర్మన్, సీఈవో జార్జ్ చాన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. వైద్య పరికరాల ఉత్పత్తి యూనిట్ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కంపెనీ యూనిట్ ఏర్పాటుకు అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబందించి అధ్యయనం చేసి నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఈక్విప్మెంట్తో పాటు, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను కోరారు.

## నేడు శిల్పి కాలనీలో అన్న ప్రసాద కార్యక్రమం



**దశ, పెద్ద అంబర్ పేట :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు శిల్పి కాలనీలో గణేష్ సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు చేశారు. శనివారం మధ్యాహ్నం గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలు జరుగుతాయనిఅనంతరం సాయంత్రం నిమజ్జనం కార్యక్రమం ఉందని సభ్యులు తెలిపారు. అన్న ప్రసాద కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజ రై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సభ్యులకు కోరారు.



## లక్ష 12 వేలుకు లడ్డు దక్కించుకున్న బండారు వెంకన్న

**దశ, సూర్యాపేట ప్రతినిధి:** గణపతి నవరాత్రుల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 30 వార్డు శ్రీశ్రీ నగర్ లో సూర్య యూత్ కమిటీ వారి 29 వ గణేష్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం లడ్డు శుక్రవారం బండారు వెంకన్న ఒక లక్ష 12 వేలకు వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముక్కిడి మధు, ముక్కిడి బాలు, హజారి సురేష్, హజారి ప్రదీప్, మరిపెద్ది శేఖర్, ఎలమంచిలి గౌతమ్, ముక్కిడి ఉపేందర్, అజయ్, శ్రీను, బొమ్మగాని శ్రీనివాస్, మద్ది ఉపేందర్ రెడ్డి, బండారు వెంకన్న, హర్ష, కౌశిక్, వెంకటరమణ, ఉమాదేవి, దుర్గ, స్వాతి, రజిని, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## మిలాద్-ఉన్-నబి సందర్భంగా అన్నదానం

**దశ, పెద్ద అంబర్ పేట :** మిలాద్ఉన్‌నబి పుట్టినరోజు సందర్భంగా జయప్రకాశ్ నగర్ కాలనీలో శుక్రవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్ పేట్ 1వ వార్డు మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ పెద్దలు, హిందూ-ముస్లిం సోదరులు, మైనారిటీ నాయకులు షేక్ లాల్ మొహమ్మద్, షేక్ చిన్న జహంగీర్, పెద్ద జహంగీర్, సయ్యద్ పాషా, నిజాం, మస్తాన్ వలి, అన్వర్, షేక్ జానీ, ఫయాజ్, మహమూద్, సయాది స్మైల్, సయ్యద్ ఇస్మాయిల్, రియాజ్, రఫీక్, అజహర్, రంజాన్ అలీ, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా యువతలో సమీర్, పాషా, షబాజ్, ఇఫ్రాహ్, రజాక్ ఇతరులు చురుకుగా సహకరించారు.



**జీఎస్టీ శ్లాబులు మార్చిన ప్రధాని నరేంద్ర మోడీ గారి చిత్ర పటానికి చైతన్యపురి మెయిన్ రోడ్ చౌరస్తాలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. బిజెపి అధ్యక్షులు నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్త ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీనియర్ నాయకులు జి వినోద్ యాదవ్ వెంకన్న ,నరేందర్ రెడ్డి , కుల్దీప్ వేణుగోపాల చారి , కొల్లూరు నవీన్ ,తిరుమల గౌడ్ , ఆనంద్ , జిల్లా కార్యవర్గ సభ్యులు ఉపేంద్ర, కుల్దీప్, నితిన్, అంజి , కృప , ఆనంద్ , పులిపి శివ , రాజేష్, శంకర్ నాయక్ , విగ్నేష్ ,అర్జున్ యాదవ్, భాగ్యక్క , శ్రీదేవి , అనిత జైన్, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.** -(దశ, చైతన్యపురి )



## వినూత్న పద్ధతిలో గణనాథుని ఊరేగించిన మహిళలు

**దశ సూర్యాపేట ప్రతినిధి :** గణేష్ నిమజ్జనం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిమజ్జన వేడుకల్లో పట్టణానికి చెందిన కొంతమంది మహిళలు వాళ్ళు ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాన్ని పల్లకిలో మోసుకుంటూ గణేష్ శోభాయాత్రలో పాల్గొని నిమజ్జనం చేశారు. మహిళలు స్వయంగా నవరాత్రి పూజలు చేసిన వినాయకున్ని పూజలకే పరిమితం కాకుండా వారే స్వయంగా ఊరేగింపుగా తీసుకెళుతున్న సన్నివేశాన్ని పట్టణ ప్రజలు ఆసక్తిగా చూసి వారిని అభినందించారు.

## బేగంబజార్ లో భారీ 3 ముఖాలతో విఘ్నేశ్వరుడు



**దశ, హైదరాబాద్:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బేగంబజార్ స్వస్తిక్ మిర్చి చౌరస్తా వద్ద రంగీన యూత్ క్లబ్, రంగిన్ వ్యాయామశాల సంయుక్త ఆధ్వర్యంలో అధ్యక్షులు భవాని శంకర్ చౌదరి, కోశాధికారి సత్యనారాయణ భగత్, భోళారంజి, విజయ శంకర్ చౌదరి, రూప్ చంద్ చౌదరి, బజ్జు పైల్వాన్, నందు శంకర్, పవన్ గోప్, రాజారాం చౌదరి,శివశంకర్ చౌదరి ల నేతృత్వంలో సుమారు 20 ఫీట్లు ఎత్తున్న మూడు ముఖాల భారీ గణనాథుని ఏర్పాటు చేశారు. దీంతో ఒక్కసారిగా బేగంబజార్ లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లు వీరుస్తుంది. ఈ సందర్భంగా భవాని శంకర్ చౌదరి, విజయ శంకర్ చౌదరి లు మాట్లాడుతూ.. బేగంబజార్ లో గత 48 సంవత్సరాలుగా వినాయకుని నవరాత్రుల్లో వివిధ రూపాలలో గణనాథులను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించే నిర్వహించుకునే ఆనవాయితీ వస్తుందన్నారు.



## సూర్యాపేటలో ఘనంగా శోభాయాత్ర

**దశ సూర్యాపేట ప్రతినిధి:** గణేష్ నిమజ్జన సందర్భంగా భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వేదిక వద్ద శ్రీ వేదాంత భజన మందిరం 74 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన తొలి విగ్రహానికి మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, టూరిజం బోర్డ్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు ప్రత్యేక పూజలు చేసి గణేష్ శోభాయాత్రను ప్రారంభించారు. ఈ శోభాయాత్రలో తెలంగాణ మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీబీఐ కేసు తేలేనా?

**మొదటి పేజీ తరువాయి**

సెంట్రల్ విజి లెన్స్ కమిషన్(సీవీసీ) తాజా వార్షిక నివేదిక తెలిపింది. డిసెంబర్ 31, 2024 నాటికి మొ త్తం కేసుల్లో 1,506 కేసులు మూడు సంవత్సరాల కంటే తక్కువ కాలం, 791 కేసులు మూడు నుంచి ఐదు ఏళ్ల మధ్య, 2,115 కేసు లు ఐదు నుంచి 10 ఏళ్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది.2,281 అవినీతి కేసు లు 10 నుంచి 20 ఏళ్లుగా, 379 కేసులు 20 ఏళ్ల కంటే ఎక్కువ కాలం విచారణ పెండింగ్‌లో ఉన్నాయని యాంటీ కరప్షన్ వాచ్ డాగ్ ఇటీవల విడుదల చేసిన నివేదిక తెలిపింది. 2024లో 644 కేసుల్లో తీర్పులు వెలువడ్డాయి.వీటిలో 392 కేసుల్లో దోషులు, 154 కేసుల్లో నిర్దోషులుగా తేలారు. 21 కేసులను డిస్‌ఛార్జ్ చేయగా, 77 కేసులను ఇతర కారణాలతో కొట్టివేసినట్టు తెలిపింది. 2024 చివరి నాటికి, అవినీతియేతర కేసులు సహా 11,384 కోర్టు కేసులు వివిధ కోర్టులలో విచారణలో పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేసింది. డిసెంబర్ 31, 2024 నాటికి సీబీఐ నమోదు చేసిన మొ త్తం 529 అవినీతి కేసులు దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 56 కేసులు ఐదేళ్లకు పైగా, 60 కేసులు మూడేళ్లకుపైగా, 64 కేసు లు రెండేళ్లకుపైగా, 64 కేసులు మూడేళ్లకుపైగా, 108 కేసులు ఏడాది నుంచి రెండేళ్ల లోపు, 241 కేసులు ఏడాది కంటే తక్కువ కా లంగా పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని కాళేశ్వరం అవినీతి కేసు ను సీబీఐకి అప్పగించింది. ప్రాజెక్టు స్థలం మార్పు, నిర్మాణ వ్యయాన్ని ఏకంగా లక్ష కోట్లకుపైగా పెంచిన నేపథ్యంలో దీనిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటి పారుదల శాఖ మం త్రి హరీష్‌రావు ప్రధాన నిందితులుగా ఉన్నారు.వాస్తవానికి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కో ల్పోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టులోని బ రాజ్ కుంగుబాటే ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో 2028 అసెంబ్లీ ఎన్నికల లో పు కాళేశ్వరం అవినీతిపై దర్యాప్తు పూర్తి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. కానీ సీబీఐ దర్యాప్తులో జరిగే జాప్యం పరిశీలిస్తే అంత త్వరగా కాళేశ్వరం కేసు దర్యా ప్తు పూర్తి అవుతుందా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం జనరల్ కన్సెంట్‌ను ఎత్తేసి మరీ సీబీఐని రాష్ట్రంలోకి ఆహ్వానించి కాళేశ్వరం కేసు అప్పగించింది. ఈక్రమంలో సీబీఐ కేసు దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయడంపై దృష్టి సారిస్తుందో, లేదో చూడాలి. అయి తే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపై కమిషన్ వేసి విచారణ జరిపించింది.కేసును సీబీఐకి అప్పగించింది.

దర్యాప్తు పూర్తిచేసి దోషులను బయటపెడితే కాంగ్రెస్‌కు రాజకీయంగా కలిసి వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు ఆ రకమైన అవకాశం ఇవ్వడానికి కేంద్రంలోని బీజేపీ సిద్ధంగా లేనిపక్షంలో సీబీఐ దర్యాప్తులో తప్పనిసరిగా జాప్యం జరుగుతుంది. ఈ క్రమంలో నిందితులుగా భావిస్తున్న వారు తప్పించుకునే అవకాశం ఉన్నది. దీంతో కాళేశ్వరం కేసులో సీబీఐ దర్యాప్తు తీరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.